# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 180

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | సోమవారం 23 డిసెంబర్ 2024 | పేజీలు 5




ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.



## కెసిఆర్‌ను కలిసిన చరణ్

### కవిత సమక్షంలో కేక్ కటింగ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్‌కి చెందిన బీఆర్ఎస్ యువ నేత పసుల చరణ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మాజీ సీఎం, పార్టీ అధినేత కెసిఆర్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్సీ కవిత అనుచరుడు అయిన చరణ్‌ని ఈ సందర్భంగా అభినందించారు. పార్టీలో మరింత క్రియాశీలకంగా పని చేయాలంటూ సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి ఆమెను కలిశారు. ఈ సందర్భంగా కవిత నివాసంలోనే బర్త్ డే కేక్ కట్ చేయించి చరణ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. నగర మాజీ మేయర్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు చరణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



- అనర్హులకు కేటాయింపు..?
- అంగడి సరుకుగా మున్సిపల్ షాపుల వ్యవహారం
- చేతులు మారిన లక్షలాది రూపాయలు
- సూత్రధారులు బీఆర్ఎస్ నేతలు, మున్సిపల్ అధికారులు
- అనుచరులకే ప్రాధాన్యం.. అర్హులకు అన్యాయం
- మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో అక్రమాలకు తెర
- కనీసం ఐడీ కారులూ లేని వారికి షాపుల కేటాయింపు..

# డబ్బులు కొట్టు.. షట్టర్ పట్టు!

- నేడు 52 మందికి అందించేందుకు రంగం సిద్ధం
- అత్యంత సీక్రెట్ మెయింటెన్ చేస్తున్న బల్దియా యంత్రాంగం
- రెండు లిస్ట్‌లు తయారు చేసిన మున్సిపల్ అధికారులు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ పట్టణంలో మీరు నిజమైన వీధి వ్యాపారులు కాకున్నా ఫర్వాలేదు.. ఆ వ్యాపారంతో అనుభవం లేకున్నా అవసరం లేదు. కనీసం గుర్తింపు కార్డు లేకున్నా ఏలాంటి ఇబ్బంది ఉండదు. వారికి కావాల్సింది.. బీఆర్ఎస్ నేతలకు అనుచరులు అయితే సరిపోతుంది. మున్సిపల్ అధికారులకు నచ్చిన వారు అయినా ఓకే. ఇంకో విషయం మరిచిపోయాం. వారు అడినంత చేయి తడిపితే మీ పేరు వ్యాపారం చేసుకునేందుకు మున్సిపల్‌కు సంబంధిన షటర్ (షాపు) రెడీ. అన్నీ మున్సిపల్ అధికారులే దగ్గరుండి చూసుకుంటారు. ఏలాంటి ఇబ్బంది రాకుండా.. దర్జాగా వ్యాపారం చేసుకోవచ్చు. ఈ విషయం అబద్ధం అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఇది నిజం.. నమ్మి తీరాల్సిందే.. ఇలాంటి అక్రమాలకు తెరలేపారు మున్సిపల్ అధికారులు.. ఎక్కడ చూసినా తాజాగా ఇదే చర్చ. అనర్హులకు అందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సోమవారం 52మందికి షాపులను అత్యంత గోప్యంగా కేటాయించేందుకు రంగం సిద్ధం చేశారు. లక్షలాది రూపాయలు గట్టుచప్పుడు కాకుండా చేతులు మారాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అత్యంత సీక్రెట్‌గా ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు మున్సిపల్ అధికారులు.

### బీఆర్ఎస్ నేతల అనుచరులకే అగ్రతాంబూలం

కరీంనగర్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనున్నది. దీంతో మున్సిపల్ అధికారులు అక్రమాలకు తెర లేపారు. ఇందుకు బీఆర్ఎస్ నేతలు తోడైయ్యారు. వీరు.. వారు కలిసి అడ్డదారులు తొక్కారు. ఇంకేముంది తమరిని ఎవరూ అడ్డుకునేది అనుకున్నారు. నిబంధనల ప్రకారం అర్హులైన వీధి వ్యాపారులకు దక్కాల్సిన షటర్లను అనర్హులకు అందించేందుకు రంగం సిద్ధం చేశారు. డబ్బులు కొట్టు.. షటరు పట్టు.. అన్న చందంగా మారింది షాపుల కేటాయింపు వ్యవహారం. కరీంనగర్ నడిబొడ్డున సివిల్ హాస్పిటల్ వద్ద మంచి డిమాండ్ ఉన్న ప్రాంతం. ఇక్కడ నిర్మించిన షటర్లు(షాపులు) కేటాయింపు వివాదాస్పదంగా మారింది. ఇదంతా చిలికి చిలికి మున్సిపల్ అధికారుల మెడకే చుట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఇందులో విచిత్రమేమిటి అంటే.. అడ్డదారులు తొక్కిన దొరకుండా వ్యవహరించడం అక్రమాలకు వెన్నతో పెట్టిన విద్య. ఇది మర్చిపోయారు మన మున్సిపల్ అధికారులు. సోయి లేకుండా వ్యవహరించారనే వాదన వినిపిస్తోంది. కనీసం వాటిని అప్పగించడంలో మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ నేతలు బుర్రను ఏమాత్రం ఉపయోగించలేదు. ఎందుకంటే వీధి వ్యాపారంతో సంబంధం లేని వారికి, కనీసం ఐడీ కార్డు లేని వారికి అందజేసేందుకు రెండు లిస్ట్‌లు రెడీ చేశారు. అసలు అర్హులనే పక్కన పెట్టేసి అనర్హులకు పెద్దపీట వేశారని తెలుస్తోంది.

### షాపుల కేటాయింపులో అవకతవకలు..

### విచారణ జరిపి అర్హులకు అందించాలి..

### కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

2



# డబ్బులు కొట్టు.. షటర్? పట్టు..!

- అనర్హులకు కేటాయింపు..?
- అంగన్? సరుకుగా మున్సిపల్? షాపుల వ్యవహారం..
- చేతులు మారిన లక్షలాది రూపాయలు
- సూత్రధారులు బీఆర్?ఎస్? నేతలు, మున్సిపల్? అధికారులు
- అనుచరులకే ప్రాధాన్యం.. అర్హులకు అన్యాయం..
- పాలకవర్గం పదవీ కాలం
- ముగుస్తున్న నేపథ్యంలో అక్రమాలకు తెర
- రెండు లిస్ట్‌లు తయారు చేసిన మున్సిపల్? అధికారులు..
- షాపుల కేటాయింపులో అవకతవకలు.. విచారణ జరిపి అర్హులకు అందించాలి..
- కలెక్టర్?, మున్సిపల్? కమిషనర్?కు సుడా చైర్మన్? కొమటిరెడ్డి నరేందర్? రెడ్డి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: పట్టణంలో మీరు నిజమైన వీధి వ్యాపారులు కాకున్నా ఫర్వాలేదు.. ఆ వ్యాపారంతో అనుభవం లేకున్నా అవసరం లేదు. కనీసం గుర్తింపు కార్డు లేకున్నా ఏలాంటి ఇబ్బంది ఉండదు. వారికి కావ్వాల్సింది.. బీఆర్?ఎస్? నేతలకు అనుచరులు అయితే సరిపోతుంది. మున్సిపల్? అధికారులకు నచ్చిన వారు అయినా ఓకే. ఇంకో విషయం మరిచిపోయాం. వారు అడినంత చేయి తడిపితే మీ పేరు వ్యాపారం చేసుకునేందుకు మున్సిపల్?కు సంబంధిన షటర్?(షాపు) రెడీ. అన్నీ మున్సిపల్? అధికారులే దగ్గరుండి చూసుకుంటారు. ఏలాంటి ఇబ్బంది రాకుండా.. దర్జాగా వ్యాపారం చేసుకోవచ్చు. ఈ విషయం అబద్ధం అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఇది నిజం.. నమ్మి తీరాల్సిందే.. ఇలాంటి అక్రమాలకు తెరలేపారు మున్సిపల్? అధికారులు.. ఎక్కడ చూసినా తాజాగా ఇదే చర్చ. అనర్హులకు అందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సోమవారం 52మందికి షాపులను అత్యంత గోప్యంగా కేటాయించేందుకు రంగం సిద్ధం చేశారు. లక్షలాది రూపాయలు గట్టుచప్పుడు కాకుండా చేతులు మారాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అత్యంత సీక్రెట్?గా ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు మున్సిపల్? అధికారులు.

**బీఆర్ఎస్ నేతల అనుచరులకే అగ్ర తాంబూలం..**

కరీంనగర్? మున్సిపల్? పాలకవర్గం పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనున్నది. దీంతో మున్సిపల్? అధికారులు అక్రమాలకు తెర లేపారు. ఇందుకు బీఆర్ఎస్? నేతలు తోడైయ్యారు. వీరు.. వారు కలిసి అడ్డదారులు తొక్కారు. ఇంకేముంది తమరిని ఎవరూ అడ్డుకునేది అనుకున్నారు. నిబంధనల ప్రకారం అర్హులైన వీధి వ్యాపారులకు దక్కాల్సిన షటర్లను అనర్హులకు అందించేందుకు రంగం సిద్ధం చేశారు. డబ్బులు కొట్టు.. షటరు పట్టు.. అన్న చందంగా మారింది షాపుల కేటాయింపు వ్యవహారం. కరీంనగర్? నడిబొడ్డున సివిల్? హాస్పిటల్? వద్ద మంచి డిమాండ్? ఉన్న ప్రాంతం. ఇక్కడ నిర్మించిన షటర్లు(షాపులు) కేటాయింపు వివాదాస్పదంగా మారింది. ఇదంతా చిలికి చిలికి మున్సిపల్? అధికారుల మెడకే చుట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఇందులో విచిత్రమేమిటి అంటే.. అడ్డదారులు తొక్కిన దొరకుండా వ్యవహరించడం అక్రమాలకు వెన్నతో పెట్టిన విద్య. ఇది మర్చిపోయారు మన మున్సిపల్? అధికారులు. సోయి లేకుండా వ్యవహరించారనే వాదన వినిపిస్తోంది. కనీసం వాటిని అప్పగించడంలో మున్సిపల్? అధికారులు, బీఆర్?ఎస్? నేతలు బుర్రను ఏమాత్రం ఉపయోగించలేదు. ఎందుకంటే వీధి వ్యాపారంతో సంబంధం లేని వారికి, కనీసం ఐడీ కార్డు లేని వారికి అందజేసేందుకు రెండు లిస్ట్?లు రెడీ చేశారు. అసలు అర్హులనే పక్కన పెట్టేసి అనర్హులకు పెద్దపీట వేశారని తెలుస్తోంది. ఈ తతంగాన్ని బీఆర్?ఎస్? నాయకులు దగ్గర ఉండి నడిపించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు కోసం వారి అనుచరుల వద్ద నుంచి లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతున్నది. ఇందులో వారి అనుచర గణానికే అధికంగా దక్కేలా ప్లాన్? వేశారు. అసలైన అర్హులు వీధి వ్యాపారులకు షాక్? ఇచ్చారు. ఇందులో మరో విషయం ఏంటంటే ఒకే ఇంటి పేరు మీద నాలుగు, మూడు, రెండు షటర్లు కేటాయించడం విశేషం. ఇలా ఎందుకు కేటాయించరని మాత్రం అడగొద్దు. మున్సిపల్? అధికారులు, బీఆర్?ఎస్? నేతలను ఎందుకంటే మా ఇష్టం వచ్చిన వారికి ఇస్తామని యథేచ్ఛగా వారు చెప్పుకోవడం సర్వసాధారణమే.

**షాపుల వ్యవహారమేంటి..?**
**ఎందుకు వివాదాస్పదం..?**


కరీంనగర్ నడిబొడ్డున సివిల్ హాస్పిటల్ వద్ద మంచి డిమాండ్? ఉన్న ప్రాంతం. ఇక్కడ గుంటకే కోట్లలో ఉంటుంది. ఇక్కడ ఒక్క షటర్? దొరికిన బాగుంటుందనే ఆలోచన అందరిలోనూ ఉంటుంది. గతంలో మున్సిపల్?కు సంబంధించిన పాత కట్టడాలు శిథిలావస్థకు చేరుకోవడంతో కూల్చి వేశారు. అక్కడ వీధి వ్యాపారులు పండ్లు, ఇతర దుకాణాలు పెట్టుకొని జీవనం సాగించేవారు. మున్సిపల్? ఆధ్వర్యంలో సంవత్సరంన్నర క్రితం నూతనంగా 126 షటర్లు(షాపులు) నిర్మించారు. నిబంధల ప్రకారం ఇవి గతంలో ఇక్కడ ఉన్న వీధి వ్యాపారులకు ఇవ్వాలి. వీటిని కేటాయించేందుకు మున్సిపల్? అధికారులు టెండర్లు పిలిచారు. 75 వీధి వ్యాపారుల పేరిట కొందరు కోర్టుకు వెళ్లారు. అనర్హులకు ఇచ్చేందుకు మున్సిపల్? అధికారులు కుట్ర పన్నుతున్నారని కోర్టుకు విన్నవించారు. అలా ఇచ్చేందుకు ఏలాంటి వీల్లేదు. అసలైన అర్హులకే అందించాలని కోర్టు డైరెక్షన్? ఇచ్చింది. కొద్ది నెలల పాటు మౌనంగా మున్సిపల్? అధికారులు. దీంతో కొత్త ఉపాయం ఆలోచన చేశారు. కరీంనగర్? మున్సిపల్? పాలకవర్గం పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనున్నది. దీంతో మున్సిపల్? అధికారులు అక్రమాలకు తెర లేపారు. కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని గుట్టుచప్పుడు కాకుండా లబ్దిదారులకు ఎంపిక చేయడం వివాదాస్పదంగా మారింది. ఇందులో ప్రధాన బీఆర్ఎస్? నేతలు సూత్రధారులు. లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా అందించాల్సిన అవసరం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు, బీఆర్?ఎస్? నేతలు కలిసి కలిసి అడ్డదారులు తొక్కారు. రెండు లిస్ట్?ల్లో.. ఒక లిస్ట్?లో 39, మరో లిస్ట్?లో 13 మందిని ఎంపిక చేశారు. ఒకే ఇంటి పేరు మీద 4,3,2 రెండు షాపులు కేటాయించడం రికార్డు. ఇందులో బీఆర్?ఎస్? నేతల అనుచరులు, అనర్హులు, వ్యాపారం చేయని వారు, కనీసం వీధి వ్యాపారం చేసే గుర్తింపు కార్డు లేని వారికి షటర్లు, షాపులు కేటాయించేందుకు రంగం సిద్ధం చేశారు. అత్యంత గోప్యంగా సోమవారం వీటిని అందించేందుకు ఏర్పాటు పూర్తి చేశారు. అసలైన అర్హులు, వీధి వ్యాపారులు మాత్రం ఇందులో ఒక్కరంటే ఒక్కరూ లేకపోవడం విశేషం.

**విచారణ జరిపి అర్హులకు అందించాలి..**

**కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌కు సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

మున్సిపల్? షాపుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, దీనిపై పూర్తిగా విచారణ జరిపి అర్హులకు కేటాయించాలని కోరుతూ . కలెక్టర్? పమేలా సత్పతి, మున్సిపల్? కమిషనర్? చాహత్? బాజ్?పేయ్?కి సుడా చైర్మన్? కొమటిరెడ్డి నరేందర్? రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారాన్ని బీఆర్?ఎస్? నేతలే దగ్గరుండి నడిపించారని, వారి అనుచరులకే డబ్బులు తీసుకొని ఇప్పించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. అసలైన వీధి వ్యాపారులకు అన్యాయం జరుగకుండా చూడాలని, మున్సిపల్? అధికారులు ఎంపిక చేసిన 52మంది అనర్హులేనని వారి దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్? పాలకవర్గం పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో బీఆర్?ఎస్? నేతలు అవినీతికి పాల్పడ్డారని, మున్సిపల్? అధికారులతో కలిసి ఈ తతంగాన్ని నడిపిస్తున్నారని నరేందర్?రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అనర్హుల జాబితా ఎంపికపై పూర్తి స్థాయి విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీధి వ్యాపారులకు షాపులు దక్కేలా న్యాయం చేయాలని పేర్కొన్నారు. బీఆర్?ఎస్? నేతల అక్రమాలకు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. షాపుల కేటాయింపుల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులకు అందించాలని కలెక్టర్?, మున్సిపల్? కమిషనర్?ను నరేందర్? రెడ్డి కోరారు.

## సంక్రాంతి తర్వాత రైతు భరోసా అందిస్తాం..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: అర్హులైన రైతులందరికీ సంక్రాంతి తర్వాత రైతు భరోసా అందిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రభుత్వ విప్?, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్?తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల ముందు చెప్పినట్లు ధరణి బంగాళాఖాతంలో వేశామని.. భూమాతను కొత్తగా తెచ్చామని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో ఆది శ్రీనివాస్ గారి నాయకత్వంలో రైతాంగానికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శాసనసభలో జరిగిన అంశాలు అన్ని మీరు ప్రత్యక్షంగా చూశారని, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం బీఆర్?ఎస్? వాళ్లు చేస్తున్నారని మండిపడ్డారు. బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించాల్సింది పోయి ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేస్తున్నారని, మొన్నటి వరకు ధరణి పేరుతో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ధరణి ప్లేస్ లో భూమాతను కొత్తగా తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు.

# భగత్‌నగర్ రిజర్వాయర్‌ను సందర్శించిన మేయర్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భగత్ నగర్ మంచి నీటి రిజర్వాయర్ పైపులైన్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి రిజర్వాయర్ పరిదిలోని డివిజన్లకు యధావిధిగా త్రాగు నీరు సరఫరా చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా విభాగం లో భాగంగా ఆదివారం రోజు నగరంలోని 33 వ డివిజన్ భగత్ నగర్ మంచి నీటి రిజర్వాయర్ ను సందర్శించారు. రిజర్వాయర్ కు త్రాగు నీరు సరఫరా అయ్యే హెచ్ డీపీఏ పైపులైన్ పగిలిపోవడంతో సంబంధిత మరమ్మతు పనులను మేయర్ యాదగిరి సునీల్ రావు స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. అధికారులు, ఏజెన్సీ కాంట్రాక్టర్లను మరమ్మతు పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకొని... స్థానికంగా ఉండి మరమ్మతు పనులను వేగవంతం చేయించారు. పైపులైన్ మరమ్మతు పనుల పై ఏజెన్సీ కాంట్రాక్టర్ మరియు అధికారులకు సలహాలు సూచనలు చేశారు. మరమ్మతు పనులను వేగవంతంగా సాయంత్రంలోగా పూర్తి చేసి...రిజర్వాయర్ పరిదిలోని డివిజన్ల కు మంచి నీటి సరఫరా ను యధావిధిగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... భగత్ రిజర్వాయర్ పరిదిలో ప్రధాన హెచ్ డి పీఏ పైపులైన్ పలు కారణాలతో పగిలిపోయి గత 5 రోజుగా పలు డివిజన్ల నీటి సరఫరా కు అంతరాయం కలిగిందన్నారు. దీంతో రిజర్వాయర్ ప్రధాన పైపులైన్ మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. స్వయంగా పైపులైన్ పనులను తనిఖీ చేసి పరిశీలించామని తెలిపారు. మరమ్మతు పనుల వేగవంతం పై అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సాయంత్రం లోగా పనులు పూర్తి చేసి... యధావిధిగా మంచి నీటిని ప్రజలకు సరఫరా చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పైపులైన్ మరమ్మతు పనులు పూర్తి చేసి యధావిధిగా త్రాగు నీటిని సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యను సన్మానించిన రాజు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాజ్యసభ ఎంపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్. కృష్ణయ్యను ఈరోజు బీసీ భవన్ లో మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు నూతన ఎంపీ కృష్ణన్న ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యులుగా కృష్ణయ్య కి అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా కృష్ణన్న బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారు. బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. భారతదేశం మొత్తం అందేలాగా మోడీతో మ్యాప్ ఖరారు చేయడంలో కృష్ణన్న పాత్ర పోషించనున్నట్లు స్పష్టం చేశారు.

# భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ జితేందర్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షిక్తమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు. హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ లోని 'శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల "లో 1983-84 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులందరూ నలభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు " పూర్వ విద్యార్థుల " ఆత్మీయ సమ్మేళనము" కార్యక్రమాన్ని 2 సెంబర్ 22 - 20- ఆదివారం నాడుపాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయిన్ని లిపాధ్యాయులను ముఖ్య అతిధులంగా విచ్చేశారు. వారు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థినీ, విద్యార్థులను ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులంతా తరు తమ కుటుంబ సభ్యులతో విచ్చేయటం విశేషం. ఈ కార్యక్రమమంతా బండి సంపత్ ఆధ్వర్యంలో మిత్రుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. వారి ఉపాధ్యాయుల బోధనలను, వారు నేర్పిన సంస్కారం, దేశభక్తి మొదలగు విషయులను వేదికపై పంచు కోవటం జరిగింది.

## బాలసదన్‌లో పరుపులు పంపిణీ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గంగాధర మండలం మంగపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మాల్యాల అఖిల్ గారు కరీంనగర్ లో గల ప్రభుత్వా వికలాంగులు %ౚ% వృద్దులు గల వృద్ధాశ్రమం మరియు బాలసదన్ లో 52 పరుపులు పంపిని చేసారు...ఇ కార్యక్రమనికి ముక్య అతిధి గా డివిజనల్ పంచాయతీ అధికారి. శ్రీనివాస్ గారు మరియు గంగాధర మండల పంచాయతీ అధికారి జనార్ధన్ రెడ్డి గారు హాజరై అయ్యరు. ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన పంచాయితీ కార్యదర్శిని అభినందించారు. కొత్తపల్లి ఈ పంచాయితీ ఆపరేటర్ అబ్దుల్ రహీం గారు పండ్లు పంపిణి చేసారు. ఇట్టి కార్యక్రమనికి మల్యాల శంకర్ గారూ, %ఞబొ% సబిత గారుహాజరై అయ్యరు.

## క్రీడా దుస్తులు పంపిణీ చేసిన నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు అన్ని పోటీలలో పై చేయి సాధించడం చాలా గొప్ప విషయమని వారి స్ఫూర్తి క్రీడా రంగానికి మార్గదర్శకమని డా.బి.ఆర్.అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించి శుభాభినందనలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి జిల్లా పరిషత్ పాఠశాల 1999-2000 సంవత్సరం మిలీనియం పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులకు సన్మానం చేసి గౌరవించుకున్నారు.

## నిరుపేద వైశ్యురాలికి కుట్టుమిషన్ పంపిణీ..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలోకరీంనగరు చెందిన నిరుపేద వైశ్యురాలు రాజమణి ఆర్థిక పరిస్థితి బాలేనందువల్ల మమ్మల్ని ఏమైనా సహాయం అందించగలరు అని సంప్రదించగా వారి యొక్క కుటుంబ పోషణ కోసం మరియు ఉపాధి కోసం కుట్టు మిషన్ అడగడం జరిగింది వారికి మా ఫౌండేషన్ ద్వారా ఈరోజు సత్య జిత్ మానసా రెడ్డి గారి సహకారంతో కుట్టుమిషన్ ఇవ్వడం జరిగింది ఇలా మా సంస్థ ద్వారా నిరుపేదల కోసం వారి యొక్క అవసరాలు తీర్చుటకు సంస్థ ముందు ఎప్పుడూ ఉంటుంది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుప తలపెట్టిన సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున ముకుంద లాల్ మిశ్రా భవన్ లో రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడుతూ, రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారథి, కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రజలు సమస్యల్లో ఉన్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడేపోరు కెరటం సిపిఎం పార్టీ అన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను, నయా ఉదారవాద విధానాలను చాలా వేగంగా అమలు చేస్తుందని, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు.

# ది కాప్ కెఫెను ప్రారంభించిన డీజీపీ జితేందర్







కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ మరియు ది కాప్ కెఫె లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ మరియు ది కాప్ కెఫె లను ఆదివారంనాడు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ప్రారంభించారు. కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏ సి కన్వెన్షన్ సెంటర్ మరియు ది కాప్ కెఫెలు అధికారులకు మరియు సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మిచామన్నారు.ఈ హాలును సిబ్బంది యొక్క కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ది కాప్ కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నిర్మించామని తెలిపారు. పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , కమిషనరేట్ లోని ఏసీపీలు, పాల్గొన్నారు.

# యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, అశాంతికి సుక్రీస్తు పరిష్కర మార్గం చూపించార న్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్ధమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటాలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ (ముందస్తు) వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని అన్నారు.

# యువతకు ఉపాధి రూప కల్పనకు కృషి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని,కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. అంతకుముందు మానకొండూర్ మినీ ట్యాంక్ బండ్ నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని పేర్కొన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొట్టి నా జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు.. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని.. ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మెదక్ జిల్లాలోని చాలా ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ వసూలు కాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం దారుణమని.. అన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు...గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లోపర్యటించానని.చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు...

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సరికావు

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జాతీయ అవార్డు గ్రహీత, పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు ఆయన స్థాయికి ఏ మాత్రం సరికాదని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా ఉన్నాయనీ, అదే సమయంలో తెలుగు సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీని పాన్ ఇండియా లెవెల్‌కు తీసుకెళ్లడంలో అల్లు అర్జున్ సహా తెలుగు నటీనటులు, దర్శక నిర్మాతలు చేస్తున్న కృషి మరువలేం. అయినప్పటికీ పనిగట్టుకుని అల్లు అర్జున్ ను, సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసేందుకు సీఎం స్థాయి వ్యక్తి యత్నించడం, పవిత్రమైన శాసనసభను వేదికగా మార్చుకోవడం అత్యంత బాధాకరమన్నారు. 'సంధ్య' థియేటర్ ఘటనలో మహిళ మరణించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారనీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమారుడు త్వరగా కోరుకోవాలని కోరుతూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సమస్య ముగిసిన తరువాత కూడా ప్రజా సమస్యలను దారి మళ్ళించేందుకు కావాలనే సీఎం మళ్లీ ఆ సమస్య ను తెరపైకి తేవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎలాం టి రాజకీయ విలువలు లేని ఎంఐఎం వాళ్లతో శాసన సభలో ప్రశ్న అడిగించుకుని మరీ సమాధానం ఇవ్వ డం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ పం చన చేరి ఆర్థిక ప్రయోజనం పొందడం ఒవైసీ సోద రులకు అలవాటే. గతంలో బీఆర్ఎస్ పంచన చేరి  ఆ పార్టీని నిండా ముంచారు. ఇప్పుడు కాంగ్రెస్ పం చన చేరారు. కాంగ్రెస్ కు అదే గతి పడుతుందన్నారు. పో లీసులకు సమాచారం ఇచ్చిన తరువాతే సంధ్య థియే టర్‌కు వచ్చినట్లు అల్లు అర్జున్ చెబుతున్నారు. అయిన ప్పటికీ సినిమా వాళ్లకు మించి ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సినిమా తరహాలో స్టోరీ అల్లడం విస్మయం కలిగిస్తోందన్నారు. నిజానికి సినిమా ఓపెనింగ్ రోజు అగ్ర హీరోలంతా ఆర్టీసీ క్రాస్ రోడ్ కు రావడం 50 ఏళ్లుగా షరా మామూలేననీ, పైగా పాన్ ఇండియా సినిమా బెన్ ఫిట్ షోకు భారీ ఎత్తున ప్రేక్షకులు రావ డం కూడా సాధారణమేనని పేర్కొన్నారు. ఈ విష యం తెలిసి కూడా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేయక పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి అమాయక మహిళ బలై, ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుం టే.. ఆ తప్పును ఇతరులపై నెట్టడటం సిగ్గు చేటు అని ఎద్దేవా చేశారు. పగబట్టినట్లుగా అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడంతోపాటు హైకోర్టు బెయిల్ ఇచ్చినా ఒక రాత్రంతా జైల్లోనే ఉంచడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. "మీ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ గురుకులాల్లో విషా హారం తింటూ విద్యార్థులు చనిపోతుంటే మీరెందుకు బాధ్యత వహించడం లేదు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల సంక్షేమ హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాము కాటుకు గురై నిత్యం చనిపోతుంటే బాధ్యులైన వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు.

